## నేర నియంత్రణకు సీసీ కెమెరాలు

బొల్లారం, ఏప్రిల్ 30: నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. బుధవారం బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జెమిని ఎడిబిల్స్ ఫ్యాట్స్ సహకారంతో బోయిన్‌పల్లిలోని ప్రధాన రహదారులతో పాటు కూడళ్ల వద్ద నూతనంగా 123 కెమెరాలు ఏర్పాటు చేశారు. డీసీపీ, జెమిని ఎడిబిల్స్ ఫ్యాట్స్ సంస్థ ప్రతినిధులు నూతనంగా ఏర్పాటు చేసిన కెమెరాలతో పాటు, కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ప్రారంభించారు. డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలిపారు. అదనపు డీసీపీ అశోక్, ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి, సీఐ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# దైవభక్తికి నిదర్శనం లింగాయత్‌లు

● ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, ఏప్రిల్ 30: దైవభక్తికి నిదర్శనం లింగాయత్‌లు అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. వీరశైవ లింగాయత్ సమాజం ముషీరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ముషీరాబాద్ చౌరస్తాలో మహాత్మా బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలు రూపుమాపడం కోసం బసవేశ్వరస్వామి చేసిన కృషి విశేషమైనదన్నారు.



మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్, తదితరులు

వారు చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ పయనించాలన్నారు. వీరశైవ లింగాయత్ రాష్ట్ర కమిటీ సలహాదారు ఆర్.విశ్వేశ్వర్, శివషరప్ప మాట్లాడుతూ వీరశైవ లింగాయత్‌లను బీసీ డి నుంచి ఓబీసీలోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం ముషీరాబాద్ అధ్యక్షుడు గౌరీశంకర్, ఉపాధ్యక్షులు శివకుమార్, కళ్యాణ్, మల్లేష్, ప్రధాన కార్యదర్శి వీరేందర్, సభ్యులు మహేష్, బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్, శ్రీధరాచార్యులు, మహేష్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ELECTION NOTIFICATION

**NOTIFICATION ISSUED UNDER RULE 22(BA)(III) & (VI) OF TELANGANA COOPERATIVE SOCIETIES RULES.1964 (Adapted in 2016)**

**Rc.No.883/HYD/SCEA/2025** **Dt: 22/04/2025**

**Sub:** Elections - Elections to Constitute the Managing Committee of the Nallakunta Cooperative Housing Society Ltd., Regd No.21027, Prasanth Nagar New Nallakunta, Hyderabad District - Election Notification - Issued.

Read: Proceedings Rc.No.883/HYD/SCEA/2025, Dt: 22-04-2025 of the Additional Registrar/State Cooperative Election Authority, Telangana, Hyderabad.

**THE ELECTION SCHEDULE OF THE NALLAKUNTA COOPERATIVE HOUSING SOCIETY LTD, REGD No. 21027, PRASANTH NAGAR, NEW NALLAKUNTA. HYDERABAD DISTRICT.**

| | | |
|---|---|---|
| 1 | Date of Issue of Election Notification by the State Cooperative Election Authority | 22-04-2025 |
| 2 | Issue of Election Notice in Form No.I by the Election Officer. | 28-04-2025 |
| 3 | Receipt of the Nominations (in form-II) by the Election Officer. (3 Working days) | 02-05-2025 03-05-2025 05-05-2025 |
| 4 | Scrutiny of the Nominations by the Election Officer | 06-05-2025 |
| 5 | Withdrawal of the Nominations, Publication of Final list Of Candidates and allotment of Symbols by the Election Officer | 07-05-2025 |
| 6 | Date of poll | 12-05-2025 |
| 7 | Counting of the Votes (after close of the poll) | 12-05-2025 |
| 8 | Declaration of the results (after Completion of Counting) | 12-05-2025 |
| 9 | Election of Office Bearers | within three days from Date of Declaration of results |

1. Total No of M.C Members to be elected -10, 2. Number of Seats reserved for SC and ST Category -Nil
3. Number of Seats in Women Category -2, 4. Number of Seats in Open Category -8

Sd/-
G.SRINIVAS RAO
Additional Registrar
State Cooperative Election authority (FAC), Telangana, Hyderabad







## ఎంఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఫార్మసీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) కోర్సుల సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## ఫార్మ్ డీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మూడేళ్ల ఫార్మ్ డీ, ఆరేళ్ల ఫార్మ్ డీ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ.శశికాంత్ తెలిపారు. కోర్సుల అన్ని సంవత్సరాల ఇన్‌స్టాంట్ పరీక్ష ఫీజును మే 7వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను మే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.






## ఎల్వోసీ పత్రాలు అందజేత



ఎల్వోసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, ఏప్రిల్ 30: మెరుగైన వైద్యం కోసం సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అండగా నిలిచారు. రాంగోపాల్‌పేట డివిజన్ చుట్టాల బస్తీకి చెందిన మహేష్, బన్సీలాల్‌పేట డివిజన్ అరుణ్‌జ్యోతి కాలనీకి చెందిన ఇల్లందుల పావని అనారోగ్యానికి గురయ్యారు. ఆదుకోవాలని ఎమ్మెల్యేను కలిసి కోరారు. ఎమ్మెల్యే తలసాని చొరవతో వారికి ఒకొక్కరికి రూ.2 లక్షల చొప్పున సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సహాయం మంజూరైంది. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. బన్సీలాల్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్‌రాజు, ప్రేమ్‌కుమార్, అబ్బాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ఓసీ అందజేత

అడ్డగుట్ట: అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన యాదగిరి కుమారుడికి చికిత్స నిమిత్తం అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి రూ.3.50 లక్షల ఎల్ఓసీ పత్రాలను బుధవారం కార్పొరేటర్ అందజేశారు.

## పార్ట్‌టైం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె బుధవారంతో తొమ్మిదో రోజుకు చేరింది. ఓయూ పరిపాలన భవనం గేటు ముందు అధ్యాపకులు చలో ఓయూ పేరుతో మహాధర్నా నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ న్యాయమైన పార్ట్ టైం టీచర్ల అన్ని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనుభవం కలిగిన వారిని తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్కాజిగిరి ఎంపీ రాజేందర్ మాట్లాడుతూ బడి చెప్పే పంతుళ్లు రోడ్లకు ఎక్కించిన పాలన ఉండదని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెద్దపెద్ద మాటలు మాట్లాడడం, రెచ్చగొట్టడం ప్రజా నాయకుని లక్షణం కాదని చురకలంటించారు. అధికారంలోకి వచ్చాక ప్రజల మేలు గురించి ఆలోచించే నాయకత్వమే సుదీర్ఘకాలం వర్ధిల్లుతుందని అభిప్రాయపడ్డారు. సీపీఎం రాష్ట్ర నాయకులు అబ్బాస్, ఐఎఫ్టీయూ జాతీయ నాయకుడు ఎం.శ్రీనివాస్, పీడీఎస్యూ జాతీయ నేత పి.మహేష్ హాజరై సంఘీభావం ప్రకటించారు. అధ్యాపక సంఘం నాయకులు సోమేష్, జానకి రామ్‌రెడ్డి, నలిగంటి శరత్, యుగంధర్, ఎస్వీ రత్నం, దుబ్బ రంజిత్ పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆన్‌లైన్ సారధి పోర్టల్‌ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయంలో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ఇకపై సారధి పోర్టల్ ద్వారా కేవలం ఒకేసారి డ్రైవింగ్ లైసెన్సు పొందవచ్చు అన్నారు. దేశ వ్యాప్తంగా రవాణా శాఖ సమాచారం మొత్తం ఒకే చోట అందుబాటులో ఉండేలా ఈ పోర్టల్ ఏర్పాటు చేయడం వలన దేశంలోని ప్రజలందరికీ ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్‌రాజ్, తిరుమలగిరి ఆర్టీఓ ఎర్రిస్వామి, కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్‌నాయక్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులు సంయమనంతో వ్యవహరించాలని, రానున్న రెండు రోజుల్లోగా కార్మికులతో చర్చించనున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమం ముఖ్యమని, కార్మికులు సహకరించాలని కోరారు. – బొల్లారం, ఏప్రిల్ 30

## సమ్మె విరమించిన కాంట్రాక్టర్ అధ్యాపకులు

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో కాంట్రాక్టు అధ్యాపకులు గత 24 రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన చేస్తూ, గత 12 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెను బుధవారం విరమించారు. నిరవధిక సమ్మె 12వ రోజులో భాగంగా ఓయూ పరిపాలన భవనం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ శిబిరం వద్దకు వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్‌రెడ్డి, ఓఎస్‌డి ప్రొఫెసర్ జితేందర్ నాయక్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసింతో కూడిన బృందం వచ్చి చర్చించింది. ఉన్నతాధికారుల సూచన మేరకు తాము చర్చిస్తున్నట్లు చెప్పారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. తక్షణమే నిరవధిక సమ్మెను నిలిపివేయాలని సూచించారు. అనంతరం దీనిపై చర్చించుకున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల జేఏసీ రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ ఉద్యమాన్ని, నిరవధిక సమ్మెను తాత్కాలికంగా ఆపివేస్తున్నట్లు ప్రకటించింది. తమ సమ్మె కాలంలో తమకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ పరుశరామ్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళపల్లి వెంకటేష్, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ చెన్న గౌడ్, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ కవిత, డాక్టర్ వినీతపాండే, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా డ్రైనేజీ సమస్యల పరిష్కారం

**ఎమ్మెల్యే ముఠా గోపాల్**

ముషీరాబాద్, ఏప్రిల్ 30: డ్రైనేజీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. బుధవారం అడిక్ మెట్ డివిజన్ రాంనగర్‌లో రూ.7లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పైప్లైన్ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కీలకమైన డ్రైనేజీ సమస్యల పరిష్కరించినట్లు తెలిపారు. అధిక నిధులు వెచ్చించి డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సమస్యలను పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. చాలాకాలంగా రాంనగర్ వాసులు డ్రైనేజీ సమస్య ఇబ్బంది పడుతున్నారని, స్థానికులు, పార్టీ నాయకులు సమస్యను తమ దృష్టికి తీసుకురావడంతో నిధులు మంజూరు చేయించి సమస్యను పరిష్కరించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శివ, బీఆర్ఎస్ నాయకులు బల్ల శ్రీనివాస్‌రెడ్డి, మాధవ్, నేత శ్రీనివాస్, బొట్టు శ్రీనివాస్, లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ ద్వారా నొప్పులకు ఉపశమనం



ఆధునీకరించిన ఫిజియోథెరపీ విభాగాన్ని ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 30: గాంధీ దవాఖానలోని ఓపీ భవనంలో ఉన్న ఫిజియోథెరపీ విభాగంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఫిజియోథెరపీ పరికరాలను వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ రాజకుమారి ప్రారంభించారు. పలు రకాల రుగ్మతలతో శారీరకమైన బాధల నుంచి ఫిజియోథెరపీ ఎక్సర్సైజ్‌ల ద్వారా ఉపశమనం లభిస్తుందని ఆమె అన్నారు. న్యూరో, ఆర్థో, సర్జరీ, గైనిక్, ప్లాస్టిక్ సర్జరీ వైద్యుల సిఫారసు మేరకు వచ్చే రోగులకు ఇక్కడ ఆధునిక పద్ధతిలో ఫిజియోథెరపీ నిర్వహించి, రోగులు త్వరగా కోలుకునేందుకు తమ సిబ్బంది పని చేస్తున్నారని ఆమె అన్నారు. ఫిజియోథెరపీ విభాగాన్ని ఆధునికరించేందుకు సహకారం అందించిన అర్పన్, రోగి సహాయత ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఆమె అభినందించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబోద్ కుమార్, ఆర్థోపెడిక్ హెచ్ఓడీ డాక్టర్ బి.వాల్యా, ఆర్ఎంఓ డాక్టర్ శేషాద్రి, అర్పన్ సంస్థ ప్రతినిధులు పరిమల్ పారిక్, చందూభాయ్, హితేంద్ర, అనిత, మయాంక్, సుధీర్, ప్రేమల్, రోగి సహాయత ట్రస్ట్ ప్రతినిధులు దేవేందర్ మెహతా, వీణ, విమల, సునీత, గీత, సంగీత, రంజన్, సోషల్ వర్కర్ జి.పవన్‌కుమార్‌యాదవ్, ఫిజియోథెరపీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల సత్తా



సమీనాబేగం



రవిశంకర్ తివారి



తేజ శ్రీనివాస్ కృష్ణ



డి.తేజశ్రీ



పి.నిఖిల్ (బొల్లారం)



పూజ కుమారి (బొల్లారం)



కె.వికాస్ (బొల్లారం)



కె.శ్వేత (బొల్లారం)




సీహెచ్ గీతిక (బొల్లారం)

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 30: పదో తరగతి వార్షిక పరీక్షలు ఫలితాల్లో సికింద్రాబాద్ మండలంలో 501 మంది విద్యార్థుల్లో 416 మంది పాసయ్యారని, 83 శాతం ఉత్తీర్ణత సాధించారని ఉప విద్యాశాఖ అధికారి జి.శ్రీధర్ తెలిపారు. ఆదయ్య స్మారక పాఠశాల, మార్కెట్, నల్లగట్ట న్యూ (ఉర్దూ మీడియం) పాఠశాలలో 100శాతం పాసయ్యారని అన్నారు. బండి జెడ్‌పీహెచ్ఎస్‌కు చెందిన పి.తేజ శ్రీనివాసకృష్ణ 547 మార్కులు, నల్లగుట్ట ఓల్డ్ జెడ్‌పీహెచ్ఎస్ విద్యార్థి సమీనాబేగం 543, నల్లగుట్ట బాలంరాయి జెడ్‌పీహెచ్ఎస్‌కు చెందిన డి.తేజశ్రీ 534, బన్సీలాల్‌పేట్ జెడ్‌పీహెచ్ఎస్‌కు చెందిన రవిశంకర్ తివారి 534 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని చెప్పారు. 14 మందికిపైగా విద్యార్థులు 500 మార్కులను సాధించారని వెల్లడించారు. సమిష్టిగా కృషిచేసి మంచి ఫలితాలను సాధించడానికి కష్టపడిన టీచర్లను ఆయన అభినందించారు.

### ప్రతిభ చాటిన బొల్లారం విద్యార్థులు

బొల్లారం: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బొల్లారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిలో పి.నిఖిల్ (536) మార్కులు, పూజ కుమారి(526), కె.వికాస్(520), పి.నిషాంత్(511), కె.శ్వేత (502), సీహెచ్ గీత(501) మార్కులు సాధించారు. ఆరుగురు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. హెచ్ఎం బి.సునీత విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను సత్కరిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ గోక నవీన్

### కాకతీయ హైస్కూల్ విద్యార్థులు..

ముషీరాబాద్: రాంనగర్ కాకతీయ హైస్కూల్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. 35 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గోక నవీన్, ప్రిన్సిపాల్ రామరాజు తెలిపారు. తీగల స్నేహన్న 583, కడిమి ఆదర్శ 572, సూరంపల్లి శృతిక 562, వెంకట లక్ష్యన్య 549 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఆవరణంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఏవో జ్యోతి పాల్గొన్నారు.

## రైతులకు హక్కులు కల్పించాలి

కవాడిగూడ, ఏప్రిల్ 30: రాజ్యాంగబద్ధంగా రైతులకు వ్యాపారితో సమానంగా హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మ్యాతరి భీమయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.అల్వారెడ్డి మాట్లాడుతూ రైతులను మోసం చేసిన వారిపై సివిల్ కేసులు కాకుండా క్రిమినల్ కేసులను నమోదు చేయాలన్నారు. ఎకరాకు పంట రుణం లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. న్యాయ సహాయం, పోలీసు సేవలు, బ్యాంకు నుంచి అప్పు తీసుకునే హక్కులను కల్పించాలన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమ పెట్టుకోవడానికి ఎకరా భూమిని కుదవ పెట్టుకొని 40 లక్షల రుణం ఇవ్వాలన్నారు. అసైన్మెంట్ చట్టం ఆర్.ఓ.ఆర్ చట్టం సీలింగ్ యాక్ట్, ఆర్.టి.ఐ యాక్ట్ చట్టాలను దిక్కరించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు చట్టబద్ధంగా ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. ఓట్టిపోయిన పాడి ఆవులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ప్రజాకవి.. శ్రీశ్రీ

చిక్కడపల్లి, ఏప్రిల్ 30: సామాన్యుల కోసమే తన రచనలు, సినీ గీతాల ద్వారా కూడా సామాన్యులకు దగ్గరైన ప్రజా కవి శ్రీశ్రీ అని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రీశ్రీ 115 వ జయంతి సభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్షరాలతో అగ్గి రవ్వలు పుట్టించి, చందస్సు సంకెళ్లను తెంచేసి, ఆధునిక కవిత్వానికి అంటుగట్టిన ప్రజాకవి శ్రీశ్రీ అని అన్నారు. ఆయన మాట పీడిత పక్షం ఆయన బాట ప్రజా మార్గం అని అన్నారు. 20వ శతాబ్దపు తొలి,చివరి అక్షరం కూడా అతడే నని ఘంటా పథంగా చెప్పవచ్చు అన్నారు. అప్పటివరకు సమాజంలో ఉన్న దోపిడీ సిద్ధాంతాలకు ప్రత్యామ్నాయంగా ముందుకు తెచ్చిన సిద్ధాంతం కమ్యూనిజం అని అన్నారు దాని సిద్ధాంతపు లోతుల్ని సులభతరం చేసి దేశచరిత్ర ల పేరుతో అక్షరాన్ని ఆయుధం చేసి అందించిన లోక కవి ఎకైక ప్రజాకవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లల బాలకృష్ణ, జి.నరేష్ , విజయ్ కుమార్ కవి పొన్నం రాజయ్యగౌడ్ పాల్గొన్నారు.